సాక్షి 21/11/17

# కుంగ్‌ఫూ, కరాటే స్టేట్ చాంపియన్ లోవరాజు



లోవరాజును అభినందిస్తున్న కళాశాల బృందం

రామచంద్రపురం: ఆలమూరులో జరిగిన 10వ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో వీఎస్‌ఎం కళాశాల బీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యు.లోవరాజు ప్రథమస్థానం కైవసం చేసుకున్నాడని ప్రిన్సిపాల్ ఎన్ ఎస్‌వీ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈనెల 19న నిర్వహించిన కుంగ్‌ఫూ ఫైనల్ పోటీల్లో గెలుపొంది 4 అడుగుల భారీ కప్పును సొంతం చేసుకున్నాడన్నారు. ఆర్గనైజర్ గానుగుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ చాంపియన్ షిప్‌లో లోవరాజు స్టేట్ చాంపియన్‌గా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో డైరెక్టర్ మధుర మీనాక్షి, సూర్యకుమారి, ఏవో సత్యనారాయణ, సూర్యనారాయణమూర్తి, రవీంద్ర, పీడీ చిక్కాల అంజిబాబు తదితర అధ్యాపకులు అభినందించారు.

ఈనాడు 21/11/17



కరాటేలో ప్రతిభ చూపిన లోవరాజుతో ప్రిన్సిపల్, తదితరులు

# రాష్ట్ర కరాటే పోటీల్లో లోవరాజు ప్రథమం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఈ నెల 19న ఆలమూరులో జరిగిన పదో రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో వి.ఎస్.ఎం. కళాశాల బీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యు. లోవరాజు ప్రథమ స్థానంలో నిలిచాడని ప్రిన్సిపల్ ఎన్.ఎస్.వి. కిరణ్‌కుమార్ తెలిపారు. కలవచర్ల సర్పంచి గానుగుల కృష్ణారావు నుంచి టైటిల్‌ను అందుకున్నారన్నారు. లోవరాజు ఛాంపియన్ షిప్ పొందిన సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డైరెక్టర్ మధుర మీనాక్షి, ఎం. సూర్యకుమారి, ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ ఏవో సత్యనారాయణ, జి. సూర్యనారాయణమూర్తి, వి. రవీంద్ర, పీడీ చిక్కాల అంజిబాబు తదితరులు అభినందించారు.